క్లుప్తంగా

ముత్యంపేటలో కాంగ్రెస్ ప్రచారం



దోమకొండ : మండలంలోని ముత్యంపేటలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు. కేసీఆర్ చెప్పే అబద్ధాలను నమ్మవద్దని కోరారు. నాయకులు అబ్రబోయిన స్వామి, అనంతరెడ్డి, అశబోయిన శ్రీనివాస్, ముత్యంగౌడ్, సీతారాం మధు, రమాకాంత్‌రెడ్డి, రసూల్, గోపాల్‌రెడ్డి, ముత్తాగౌడ్, బాల్‌రెడ్డి, శ్రీహరి, బాల్‌నర్సు, సిద్ధాగౌడ్, డాక్టర్ రాజు, చాకలి నరేష్, చాకలి అంజయ్య పాల్గొన్నారు.

హన్మాజీపేట్‌లో..

బాన్సువాడ రూరల్ : మండలంలోని హన్మాజీపేట్‌లో ఆదివారం కాంగ్రెస్ నాయకులు గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే చేపట్టబోయే పథకాల గురించి వివరించారు. కాసుల రోహిత్, మధుసూదన్‌రెడ్డి, సంజీవ్, వెంకాగౌడ్, కాత్రోత్ రూప్‌సింగ్, పర్వారెడ్డి, సతీష్‌గౌడ్, అక్తర్ పాల్గొన్నారు.

అమ్మవారికి నెక్లెస్ అందజేత



దోమకొండ : మండల కేంద్రంలోని చాముండేశ్వరి అమ్మవారికి గ్రామానికి చెందిన చింతకింది స్వామిగౌడ్ ఆదివారం 5 గ్రాముల బంగారు నెక్లెస్‌ను అందజేశారు. స్థానిక ఎల్లమ్మ ఆలయానికి సైతం ఆయన బంగారు నెక్లెస్ అందజేశారు. కామారెడ్డికి చెందిన కాటిపల్లి శ్రీనివాస్ వెండి తీర్థం గిన్నెను అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు పాలకుర్తి శేఖర్, జెడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, ఎంపీపీ శారద, సర్పంచ్ అంజలి, సీడీసీ చైర్మన్ ఐరేని నర్సయ్య ఉన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతలను సన్మానించారు.

టీడీపీకి పూర్వవైభవం

లింగంపేట : రాబోయే రోజుల్లో టీడీపీకి పూర్వ వైభవం వస్తుందని ఆ పార్టీ ఎల్లారెడ్డి ఇన్‌చార్జి మహేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన లింగంపేటలో మాట్లాడారు. టీడీపీ తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో తెలుగు దేశం పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడం బాధాకరమన్నారు. కొమ్ముల లక్ష్మీనారాయణ, కిషన్, జగ్యానాయక్, గంగాధర్, లింగం పాల్గొన్నారు.

కేబుల్ ఆపరేటర్లకు బీమా కల్పించాలి



లింగంపేట : కేబుల్ ఆపరేటర్లకు బీమా సౌకర్యం కల్పించాలని మండల కేబుల్ ఆపరేటర్ల సంఘం అధ్యక్షుడు దూరిశెట్టి అశోక్ కోరారు. ఆదివారం లింగంపేటలోని పెద్దమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నెల పొల్కంపేటకు చెందిన భైరయ్య గుండెపోటుతో మృతి చెందడంతో ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఆపరేటర్లు ఘని, బాబుజాని, రమేశ్, రాజు, లచ్చయ్య, ప్రవీణ్‌రెడ్డి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

చౌకి రాజేందర్‌కు ఎక్సలెన్స్ అవార్డు



కామారెడ్డి అర్బన్ : కామారెడ్డికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, కవి, రచయిత చౌకి రాజేందర్‌కు ఆదివారం వరంగల్ నిశెట్టి జగదీశ్వరయ్య ఫౌండేషన్ అబ్దుల్ కలాం నేషనల్ లెవల్ టీచింగ్ ఎక్సలెన్స్-2023 అవార్డును అందజేసింది. సాహితీ, ఉపాధ్యాయ సేవలకు గానూ తనకు అవార్డును అందజేయడం సంతోషంగా ఉందని రాజేందర్ అన్నారు.

గౌతమికి కురుమ ప్రతిభ అవార్డు



కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి పట్టణ పరిధిలోని దేవునిపల్లికి చెందిన చెట్కూరి గౌతమి కురుమ ప్రతిభ అవార్డు అందుకుంది. కురుమ సంఘం రాష్ట్రశాఖ ఆదివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కురుమ ప్రతిభ విద్యార్థులకు అవార్డులు అందజేయగా గౌతమి అందుకుంది.

కొలువుదీరిన అమ్మవారు

జిల్లాలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం మండపాల్లో అమ్మవారిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. తొలి రోజు అమ్మవారు బాలత్రిపుర సుందరి దుర్గాదేవి అవతారంలో దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. పలువురు భక్తులు అమ్మవారి దీక్ష స్వీకరించారు.

– సాక్షి, నెట్‌వర్క్



నాగిరెడ్డిపేట మండలం అక్కంపల్లి-చిన్నపేటలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు





దోమకొండలో దుర్గమ్మను మండపానికి తీసుకెళ్తున్న భక్తులు, రాజంపేటలో..



మహమ్మద్‌నగర్‌లో పూజలు చేస్తున్న జెడ్పీచైర్‌పర్సన్ శోభ దంపతులు



గోర్గల్‌లో పూజలో పాల్గొన్న భక్తులు



మిర్జాపూర్ గాయత్రి దేవి ఆలయంలో..



ఎల్లారెడ్డిలో..



సదాశివనగర్‌లో..



పిట్లం మండలం పోతురెడ్డిపల్లిలో..



బాన్సువాడలో..

కాంగ్రెస్ వైపు ప్రజల చూపు

బిచ్కుంద : రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనతో ప్రజలు విసిగిపోయి, కాంగ్రెస్ వైపు చూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గంగారాం అన్నారు. ఆదివారం బిచ్కుందలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మున్నూరు కాపు సంఘంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. సీఎం కేసీఆర్ అన్ని పథకాలను బీఆర్ఎస్ కార్యకర్తలకు ఇచ్చి పేదలను మోసం చేశారన్నారు. కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. జుక్కల్‌లో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వస్తుందన్నారు. పీసీసీ డెలిగేట్ విఠల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ నాగ్‌నాథ్, గంగాధర్, కలీంపటేల్, భాస్కర్‌రెడ్డి, సాగర్, అశోక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గంగారాం

బీజేపీలో చేరిక



మాచారెడ్డి : పాల్వంచ మండల కేంద్రానికి చెందిన 136 మంది యువకులు బీజేపీ కామారెడ్డి నియోజక వర్గ ఇన్‌చార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి సమక్షంలో ఆదివారం బీజేపీలో చేరారు. వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ ఓటమి భయంతోనే రెండు చోట్ల పోటీ చేస్తున్నారని అన్నారు.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన 9 ఏళ్లలో చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. కామారెడ్డి గడ్డపై కాషాయ జెండా ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాన్నాల వెంకట్ రెడ్డి, తోట బాల్‌రాజు, నర్సింహచారి, బూస సురేష్, స్వామి, శ్రీనివాస్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, రాములు, పరశురాములు, అశోక్ ఉన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం



పిట్లం : క్రీడల్లో గెలుపోటములు సహజమని బీఆర్ఎస్ నాయకుడు హరీశ్‌సింధే అన్నారు. పిట్లం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. జెడ్పీటీసీ అరికెల శ్రీనివాస్ రెడ్డి, టోర్నమెంట్ నిర్వాహకులు అన్వర్ జునెది తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



పెద్దకొడప్‌గల్/పిట్లం : ప్రజలు ఎన్నికల నిబంధనలు పాటించాలని పోలీసులు కోరారు. ఆదివారం పెద్దకొడప్‌గల్ మండలం అంజనీ చౌరస్తా వద్ద ఎస్సై కోనారెడ్డి ఆధ్వర్యంలో, పిట్లంలో హెడ్‌కానిస్టేబుల్ సాయాగౌడ్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు.

బీఆర్ఎస్ నేతల సంబురాలు





రామారెడ్డిలో సంబురాలు చేసుకుంటున్న నాయకులు, బీబీపేటలో

బీఆర్ఎస్ అభ్యర్థులకు సీఎం కేసీఆర్ బీ ఫామ్‌లు అందజేయడంతో పాటు మేనిఫెస్టో ప్రకటించడంతో బీఆర్ఎస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. గ్రామాల్లో టపాసులు కాల్చి స్వీట్లు తినిపించుకున్నారు. సబ్బండ వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా సీఎం కేసీఆర్ మేనిఫెస్టోను ప్రవేశపెట్టారని నాయకులు అన్నారు. – సాక్షి, నెట్‌వర్క్



మద్నూర్‌లో..



నస్రుల్లాబాద్‌లో..

ఉద్యోగాలు పొందిన వారికి సన్మానం

కామారెడ్డి అర్బన్ : పోలీసు శాఖలో ఇటీవల ఉద్యోగాలు పొందిన 22 మంది మున్నూరుకాపు యువతను మున్నూరుకాపు సంఘం జిల్లా కార్యాలయంలో ఆదివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు మామిండ్ల అంజయ్య, ప్రధాన కార్యదర్శి పెట్టుగాడి అంజయ్య, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దేవేందర్, ప్రతినిధులు కుంటి ఆంజనేయులు, బాజ లలిత, శ్రీకాంత్, హన్మాండ్లు, శేఖర్, ఆకుల శ్రీనివాస్‌రావు, ఎం లింగం పాల్గొన్నారు.



ఆర్మీ జవాన్‌కు..

రాజంపేట : రాజంపేటకు చెందిన బచ్చగారి నితీష్ ఆర్మీ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఆదివారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నితీష్‌ను సన్మానించారు. పండరినాథ్, సాయిబాబా పటేల్, స్వామి, సురేష్, ప్రభాకర్, బాలచంద్రం పాల్గొన్నారు.

ఘనంగా ఉర్దూ కవి సమ్మేళనం



బిచ్కుంద : ముస్లింలు మహ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో నడవాలని మౌలానా మహ్మద్ రిజ్వాన్ ఖాస్మీ అన్నారు. శనివారం రాత్రి బిచ్కుందలో దారుల్ ఉలూమ్ మదర్సాలో ఏర్పాటు చేసిన ఉర్దూ కవి సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని మిలాద్ ఉన్ నబీ నాతియా ముషాహెరా కవి సమ్మేళనం నిర్వహించారు. యూపీ, హైదరాబాద్, నిజామాబాద్, బోధన్, దెగ్లూర్ ప్రాంతాల నుంచి కవులు సమ్మేళనంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో హాఫిజ్ మహ్మద్ గౌస్, కలిం పటేల్ పాల్గొన్నారు.

18న మండల సర్వ సభ్య సమావేశం

లింగంపేట: లింగంపేట మండల సర్వ సభ్య సమావేశం ఈ నెల 18న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. ఉదయం 11 గంటలకు మండల పరిషత్ అధ్యక్షురాలు గరీబున్నిసాబేగం అధ్యక్షతన ఐకేపీ కార్యాలయం సమావేశం హాలులో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు హాజరు కావాలన్నారు.

ఆర్థిక సాయం

భిక్కనూరు: మండల కేంద్రానికి చెందిన ఫొటోగ్రాపర్ బండి రామగిరి ఇటీవల మృతి చెందాడు. ఆయన స్నేహితులు బాధిత కుటుంబానికి రూ.20 వేలు, 25 కిలోల బియ్యం అందజేశారు. రమేష్‌యాదవ్, వేణుగౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అబ్దుల్ కలామ్‌కు ఘన నివాళి



కామారెడ్డిఅర్బన్ : మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలామ్ జయంతి సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థలో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్, గ్రంథాలయ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. సమాచార చట్ట పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అబ్దుల్ కలామ్ చిత్రపటానికి కమిటీ ప్రతినిధులు నివాళులు అర్పించారు. ప్రతినిధులు ఎంఏ సలీం, ప్రదీప్‌కుమార్, ఎంవీ భాస్కర్, శ్రీనివాస్, డి లలిత, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకలు



భిక్కనూరులోని కొత్తపేటలో బతుకమ్మలతో మహిళలు

జిల్లాలో బతుకమ్మ వేడుకలు కొనసాగుతున్నాయి. ఆదివారం ఆయా గ్రామాల్లో మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మ పేర్చారు. సాయంత్రం ఒకచోట చేరి బతుకమ్మ ఆడి పాడారు. అనంతరం చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. – కామారెడ్డి రూరల్/భిక్కనూరు

ఆధ్యాత్మికం..

కలశాలతో శోభాయాత్ర



ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి వైశ్యసంఘం ఆధ్వర్యంలో ఆదివారం కలశాలతో శోభాయాత్ర నిర్వహించారు. దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పోచమ్మ ఆలయం నుంచి కలశాలతో 108 జంటలు శోభాయాత్ర నిర్వహించాయి. అనంతరం కన్యకా పరమేశ్వరి అమ్మవారికి అభిషేకం, పూజలు చేశారు. ముత్యపు సుదర్శన్, విఠల్, సంతోష్ ఉన్నారు.

శబరిమాత ఆశ్రమంలో భజనలు

తాడ్వాయి : తాడ్వాయిలోని శబరిమాత ఆశ్రమంలో శనివారం రాత్రి భక్తులు ప్రత్యేక భజనలు చేశారు. వేంకటేశ్వర, దత్తాత్రేయా, మార్కండేయ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

తాడ్వాయిలో బోనాల ఊరేగింపు



తాడ్వాయి : తాడ్వాయిలో ఆదివారం బోనాలను ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. శబరిమాతా ఆశ్రమం నుంచి దుర్గామాత మండపం వరకు డీజే సౌండ్లతో సాంస్కృతిక కార్యక్రమాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం మండపాలలో ప్రతిష్ఠించిన దుర్గా మాత విగ్రహాలకు బోనాలను సమర్పించారు.

కేసీఆర్ ప్రజల నమ్మకాన్ని కోల్పోయారు

బాన్సువాడ రూరల్ : బూటకపు హామీలతో పాలన చేస్తున్న కేసీఆర్ తెలంగాణ ప్రజల్లో నమ్మకాన్ని కోల్పోయారని బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాసుల బాలరాజు అన్నారు. ఆదివారం బాన్సువాడలోని ఆయన ఇంట్లో బోర్లం, మొగులాన్‌పల్లికి చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఆయన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ ఒకే విడతలో చేస్తుందన్నారు. వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామన్నారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకుండా కేసీఆర్ మోసం చేశారని విమర్శించారు. మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ ఖాలెఖ్, ఉద్దర హన్మాండ్లు, గణేష్, మధుసూదన్‌రెడ్డి, పర్వారెడ్డి, సతీష్‌గౌడ్, చందర్ నాయక్, ప్రభాకర్, తోట శ్రీనివాస్, మంద పోశయ్య, బస్వయ్య, మోహన్, పవన్, జైరాం, నితిన్, దర్సింగ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాసుల బాలరాజు

కార్యవర్గం..

మున్నూరుకాపు సంఘం కమిటీ



బాన్సువాడ రూరల్ : మున్నూరు కాపు బాన్సువాడ నియోజకవర్గ కార్యవర్గాన్ని ఆదివారం బాన్సువాడలోని సంఘం భవనంలో ఎన్నుకున్నారు. నియోజకవర్గ కన్వీనర్‌గా వనం గంగాధర్, కో కన్వీనర్‌గా దాసరి శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. ఎన్నికైన వారిని బాన్సువాడ మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి వీరేశం సన్మానించారు. నాయకులు శ్యామల శ్రీనివాస్, వెంకటరమణ, పుల్లెని బాబురావు, గాండ్ల రమణ, సునుగురు సత్యం, బుడ్మి మాణిక్యం, చందూర్ రాము, సుభాష్, డాక్టర్ వెంకటేష్ పాల్గొన్నారు.

నవ చైతన్య యూత్ క్లబ్..

కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలో నవచైతన్య యూత్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సిహెచ్ రమేష్, ఉపాధ్యక్షుడిగా సురేష్, ప్రధాన కార్యదర్శిగా నవీన్‌కుమార్, సహాయ కార్యదర్శిగా శ్రీనివాస్, కోశాధికారిగా రాజు, సహాయ కోశాధికారిగా స్వామి, సలహాదారులుగా రాజేందర్, కృష్ణ, నరేష్, స్వామి, కార్యవర్గ సభ్యులుగా నవీన్, గంగాధర్, రవి, కల్యాణ్‌ను ఎన్నుకున్నారు.

దేవునిపల్లి యాదవ సంఘం..



కామారెడ్డి రూరల్: కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి యాదవ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లద్దూరి లక్ష్మీపతియాదవ్, ఉపాధ్యక్షులుగా మంచాల లింగంయాదవ్, గొల్ల రాజేశ్వర్, సెక్రెటరీగా బండారి రమేష్ యాదవ్, జాయింట్ సెక్రెటరీగా సాయిరాం యాదవ్, కోశాధికారిగా పిల్లి శివరాములుయాదవ్, సలహాదారులుగా లద్దూరి శ్రీనివాస్ యాదవ్, కృష్ణ యాదవ్, హనుమంత్ యాదవ్, రాములు యాదవ్, కోటయ్యయాదవ్, రమేష్‌యాదవ్ ఎన్నికయ్యారు.

గంగపుత్ర సంఘం జిల్లా కమిటీ



కామారెడ్డి అర్బన్ : గంగపుత్ర సంఘం కామారెడ్డి జిల్లా ఆవిర్భావ సభను ఆదివారం నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడిగా మారవేణి రాజన్న, ప్రధాన కార్యదర్శిగా పాక వెంకటి, కోశాధికారిగా అంగల రాజ ప్రభాకర్ ఎన్నికయ్యారు. పాక రవిప్రసాద్, పంపరి శ్రీనివాస్, గౌనె శ్రీనివాస్, పరమేశ్వర్ పాల్గొన్నారు.

కుప్రియాల్ బీసీ ఐక్యవేదిక కమిటీ

సదాశివనగర్ : మండలంలోని కుప్రియాల్‌లో ఆదివారం బీసీ ఐక్య వేదిక నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కలాలి రాజాగౌడ్, ప్రధానకార్యదర్శిగా శ్రీరాం లింగం, కోషాధికారిగా శ్రీరాం రమేశ్‌ను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా శ్రీరాం లింగం ముదిరాజ్, రాజాగౌడ్, పెద్ద స్వామి గౌడ్, సాయాగౌడ్, గౌలుసుల లింగం, ఎర్రవాటి బాల్‌రాజు, చిన్న నర్సింలు, చిన్న గంగయ్య, వీరేశం, బాల్‌రాజ్ ఎన్నికయ్యారు.

చేనేత ఐక్యవేదిక కోర్‌కమిటీ సభ్యుడిగా కృష్ణహరి



కామారెడ్డి టౌన్ : చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడిగా జిల్లా కేంద్రానికి చెందిన సబ్బని కృష్ణహరిని నియమించారు. ఆదివారం రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ నియమాకపత్రాన్ని అందజేశారు.